

19 సూర్య www.suryaa.com

వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,5 నవంబర్ 2025

8 పేజీలు

# జిల్లాలో ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేయాలి

పోలవరం ఆర్అండ్ఆర్,
జాతీయ రహదారుల భూసేకరణలపై
జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో పోలవరం నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజి, కాలనీల నిర్మాణం, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ పునరావాస కార్యక్రమాలు, జాతీయ రహదారుల నిర్మాణానికి, సెల్ ఫోన్ నెట్వర్క్ టవర్ల ఏర్పాటునిమిత్తం భూ సేకరణపై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు, తూర్పుగోదావరి, మన్యం జిల్లాలలోని పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజిలో భాగంగా భూమికి భూమి, ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మాణాలు, తదితర పనులకు గాను ఏలూరు జిల్లాలో 4434 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటికే బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి

- తరువాయి 2లో..

# అన్నదాతలకు పరిహారం అందేనా..?

- ఇప్పటికి పూర్తి కాని పంట సర్వే
- నిండా మునిగిన వరి రైతులు - తొలి పంటే నీటి పాలు
- సాయం అందకుంటే పుట్టి మునిగినట్టే !



**ఏలూరు,సూర్య ప్రతినిధి :** ఖరీఫ్ చివరి దశకి చేరుతుండగా మొంథా తుఫాన్ పిడుగు లా వచ్చి రైతులకు భారీ నష్టం చేకూర్చింది. తొలి పంటలోనే చేదు అనుభవం మిగిల్చింది.ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఏకంగా 15 వేల హెక్టర్‌లలో పంటలు నాశనమయ్యాయి.వీటికి పరిహారం ఎన్నటికీ అందుతుందో తెలియక రైతులు అయోమయంలో ఉన్నారు. వాస్తవానికి ప్రతి ఏటా అక్టోబర్ -నవంబర్ మాసాలలో అల్ప పీడనం లేదా తుఫాన్‌లతో రైతులు బిక్కు బిక్కుమంటారు. పంటల భీమా అమలులో ఉన్నప్పుడు రైతులకు కొంచం ధీమాగా ఉండేది.అయితే రైతులను ఈమేరకు సన్నద్ధం చేయటంలో ప్రభుత్వం ఏది ఉన్నా రైతుకు మాత్రం కష్టాలు తప్పడం లేదు.

**- మళ్ళీ అవే కష్టాలు -** ఈసారి కూడా రైతులకు గత కష్టాలే ఎదురయ్యాయి. ప్రభుత్వం మాత్రం పంట నష్టంఅంచనా,పూర్తిస్థాయిలో క్షేత్ర పరిశీలన, జరిగిన పంట నష్టంపై తుది నీవేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఎట్టి పరిస్థితిలో సర్వే సక్రమంగా జరగాలని,

- తరువాయి 2లో..

# ఔత్సాహిక వేత్తలు పరిశ్రమలు స్థాపనకు సహకారం ..

అధికారులకు
జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం




**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా ఒక్కఅనుమతులు ఇవ్వడమే కాకుండా ఔత్సాహిక వేత్తలు యూనిట్‌లను గ్రౌండ్ చేసేవరకు పరిశ్రమలశాఖ అధికారులుఅన్ని సహాయ సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన 24వ జిల్లా పరిశ్రమల ఎగుమతులప్రోత్సాహక మండలి సమావేశాన్ని జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగింది. తొలుత పరిశ్రమల స్థాపనకు ఉత్సాహం చూపిస్తున్న ఔత్సాహికవేత్తల వివరాలను, ప్రస్తుతం కొనసాగుతున్న పరిశ్రమల వివరాలు, కొత్తగా

- తరువాయి 2లో..

# భారత్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు

- నార్వే వ్యాపారవేత్తలతో
ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఓస్లో- నార్వే,/ఏలూరు,మేజర్ న్యూస్ :** నార్వే అధికారిక పర్యటనలో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా ఏడుగురు సభ్యుల భారత ఎంపీల బృందం సోమ, మంగళ వారాల్లో అనేక ప్రత్యేక కార్యక్రమాలు, సదస్సులలో బిజీగా పాల్గొన్నారు. సోమవారం ఉదయం రాజధాని ఓస్లోలోని ఇన్స్టిట్యూట్ ఫర్ సోషల్ రీసెర్చ్ భవనంలో 'సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ జెండర్ ఈక్వాలిటీ' వారు నిర్వహించిన 'లింగ సమానత్వం లో నార్వే ప్రయాణం' అనే ప్రత్యేక కార్యక్రమంలో

- తరువాయి 2లో..





# నూజివీడును విజయవాడ జిల్లాలో కలపండి

- మంత్రివర్గ ఉపసంఘానికి సిటిజన్ ఫోరమ్ వినతి

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు నియోజకవర్గాన్ని విజయవాడ (ఎన్టీఆర్) జిల్లాలో కలపాలని నూజివీడు సిటిజన్ ఫోరమ్ ప్రతినిధులు జిల్లాల పునర్విభజన కమిటీ మంత్రివర్గ ఉప సంఘానికి విజ్ఞాపన పత్రాలను అందచేశారు. మంగళవారం అమరావతి సచివాలయంలో రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్,హెూం మంత్రి వంగలపూడి అనిత,దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలను కలిసి ఈ మేరకు ఫోరమ్ ప్రతినిధులు వినతి పత్రాలను అందచేశారు. జిల్లాల పునర్విభజన ప్రక్రియ చివరి దశకు వచ్చినందున నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాలనే ప్రజల ఆకాంక్షను వినతి పత్రం ద్వారా వారికి తెలియచేయగా వారు అందులకు సానుకూలంగా స్పందించి ఈఅభ్యర్ధనను

- తరువాయి 2లో..

# వృద్ధులకు కేక్ తినిపించిన జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక అశోక్ నగర్‌లోని నిశ్చింత వృద్ధాశ్రమంలో సీనియర్ సిటిజన్స్ మధ్యలో కేక్ కట్ చేసి జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తన పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు ఉచిత భోజనసదుపాయాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వారికి కావలసిన నిత్యవసర సరుకులను కూడా జిల్లా ఎస్పీ

- తరువాయి 2లో..

# జిల్లాలో ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేయాలి

**మొదటిపేజి తరువాయి**

మండలాలలో గుర్తించిన భూములకు సంబంధించి ఇంకా సేకరణ చేయాల వసిన భూములకు సంబంధించి భూసేకరణ ప్రకటనలు వెంటనే జారీ చేయాలన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి ఎన్ . హెచ్. 165, గ్రీన్ ఫీల్డ్ హై వే ,జీలుగుమిల్లి- పట్టిసీమ, ,పెదన-లక్ష్మీపురం 216-హెచ్ రహదారి, పట్టిసీమ-గూటాల రహదారుల భూసేకరణపై జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబందించి కోర్టలలో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఏలూరు జిల్లాలో చేపట్టే భూసేకరణకు సంబంధిత శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూసేకరణ కోసం భూమిని గుర్తించిన తర్వాత ఆయా గ్రామాలలో పీసా కమిటీతో గ్రామ సభలు నిర్వహించి, ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ద్వారా భూములు అందించిన వారికి నిర్దేశించిన సమయంలోగా పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, భూసేకరణకు సంబంధించి భూమి యజమాని చనిపోయి ఉంటె, వారి వారసులను గుర్తించి నిబంధనల మేరకు పరిహారాన్ని వారికి చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో లు యం.అచ్యుత అంబరీష్, రమణ, స్పెషల్ కలెక్టరు యస్.సరళ వందనం, కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారి పోతురాజు, జిల్లా భూసేకరణ అధికారులు, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు ,తదితరులు పాల్గొన్నారు.

## తపస్ హైస్కూల్‌లో విద్యార్థి నాయకత్వ ఎన్నికలు








**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చిన్న వయసులోనే ప్రజాస్వామ్య వ్యవస్థను అర్థం చేసుకోవడం చాలా అవసరం అని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చైర్మన్ దాకారపు కృష్ణ అన్నారు. స్థానిక తపస్ హై స్కూల్ లో మంగళవారం విద్యార్థి నాయకత్వ ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని స్కూల్ చైర్మన్ దాకారపు కృష్ణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు మంచి నాయకులుగా సమాజానికి సేవ చేసే పౌరులుగా ఎదగటానికి ప్రేరణగా నిలుస్తాయన్నారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య చైతన్యాని పెంపొందించెందికు హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్,డిప్యూటీ హెడ్ గర్ల్ పదవుల కోసం పోటీలు నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రాంగణం అంతా పూర్తి స్థాయిలో ఎన్నికల కేంద్రంగా అలంకరించబడింది. పోలింగ్ బాక్సులు అభ్యర్థుల ఫోటోలు గుర్తులు కోడ్‌లు ఇలా అన్ని సక్రమంగా అమర్చబడ్డాయి. విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హెడ్ బాయ్ పదవికి ఎం.సంతోష్,టి. నాగచైతన్య ఇతరులు పోటీలలో నిలిచారు. హెడ్ గర్ల్ పదవికి పోటీ చేసిన విద్యార్థులు డి.ప్రియాంక,ఎ. కుందన,ఎస్ శ్రావ్య,జి.అక్షయ,టీ ప్రణీత,ఏ. భవాని ఉన్నారు. డిప్యూటీ హెడ్ గర్ల్ పదవికి పోటీ చేసిన విద్యార్థులు ఎం.జాహ్నవి ఎం.సత్యాను, ఏ.దివ్య, బి. గీత ఉన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం ఎన్నికల ను సమర్థవంతం గా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా ఎస్పీ శివ కిషోర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ పుట్టినరోజు సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ మంగళవారం ఎస్పీ కిషోర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు జిల్లాలోని ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ సమస్య రాకుండా రౌడీయిజం,గంజాయి, డ్రగ్స్ ను సమూలంగా నిర్మూలన చేసి,నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తున్నారని ఎస్పీ శివ కిషోర్‌ను కొండ్రెడ్డి కిషోర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జంగారెడ్డిగూడెం ఏఎస్పిగా ఆర్ సుస్మిత



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం డివిజనల్ పోలీస్ అధికారిగా ప్రప్రథమంగా ఏఎస్పిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు జంగారెడ్డిగూడెం ఎస్‌డిపిఓకు డిఎస్పి స్థాయి అధికారుల నే నియమించారు. రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్రంలో ప్రప్రథమంగా జంగారెడ్డిగూడెం, చింతూరు, పార్వతీపురం సబ్ డివిజనల్‌కు యువ ఐపీఎస్ అధికారు లను ఏఎస్పీలుగా నియమించారు.

ఈ ఉత్తర్వులల్లో జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్‌కు యువ ఐపీఎస్ అధికారిణి ఆర్ సుస్మితను గ్రే హౌండ్స్ అసాల్ట్ కమాండర్ స్థానంనుండిఏఎస్‌పిగా ప్రభుత్వం నియమిం చింది. ఆమె రెండు మూడు రోజులలో జంగారెడ్డిగూడెంలో ఏఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నట్లు మేజర్ న్యూస్ ప్రతినిధికి సోమవారం సాయంత్రం తెలిపారు. జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజనల్ 1993 మార్చి 4వ తేదీన ఏర్పాటు అయింది. ఇప్పటివరకు 24మంది డిఎస్పీలుగా పనిచేశారు. ప్రస్తుతం డీఎస్పీగాయు రవిచంద్ర 2024ఫిబ్రవరి 24వ తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించారు ఈ 24 మందిలో 20వ డిఎస్పీగా ఎం.స్నేహిత ఒక్కరే మహిళా పోలీస్ అధికారిణిగా సేవలు అందించారు.సుస్మిత కూడా డి.ఎస్.పి గానే పనిచేశారు. జంగారెడ్డిగూడెం పోలీస్‌సబ్ డివిజనల్ జంగారెడ్డిగూడెం,చింతలపూడి,సర్కిల్ కార్యాలయాలు ఉన్నాయి.పోలీస్‌స్టేషన్‌లు ,జంగారెడ్డి గూడెం, జంగారెడ్డిగూడెం ట్రాఫిక్ పోలీస్, లక్కవరం, తడికలపూడి ధర్మాజీ గూడెం ,చింతలపూడి ఉన్నాయి. నూతనంగా ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్న సుస్మిత సబ్ డివిజన్‌లో పారదర్శకంగా విధులు నిర్వహించి సేవలు అందిస్తారని ప్రజలందరూ ఆశాభావంతో ఉన్నారు.

## ఔత్సాహిక వేత్తలు పరిశ్రమలు స్థాపనకు సహకారం ..

**మొదటిపేజి తరువాయి**

ప్రారంభించబోయే పరిశ్రమలు, వ్యాపారాలు, ఎదురవుతున్న ఇబ్బందుల గురించి పరిశ్రమల శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా ఔత్సాహికవేత్తలకు అనుమతులు ఇచ్చి సరిపెట్టడం కాకుండా వారు యూనిట్ ఏర్పాటు చేసి ఉత్పత్తిని ప్రారంభించేంతవరకు పూర్తి సహాయ సహకారాలను అందించాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. త్వరలో రైస్ మిల్లర్స్ తో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, వారు మిల్లింగ్ ఒకటే కాకుండా వివిధ రకాలు ఉత్పత్తులను ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూములు అందుబాటులో లేవని, పరిశ్రమల స్థాపనకు సొంత భూమి కలిగిన యజమానులతో భాగస్వామ్యంగాని, లేదా బ్రాండెడ్ కంపెనీలతో టై అప్ చేసుకోవడానికి సహకారం అందించాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహికవేత్తలకు జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలను అందించడానికి సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు. పారిశ్రామిక, సేవ రంగాల్లో అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. జిల్లాలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనేకమంది పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని, నూతన పరిశ్రమల స్థాపనకు అనుమతులు, బ్యాంకు రుణాలు మంజూరు, మౌలిక వసతుల కల్పనలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ భూములు అందుబాటులో లేవని సాధ్యమైనంత వరకు నూతన పారిశ్రామికవేత్తలు సంబంధిత భూ యజమానుల భాగస్వామ్యంతో పరిశ్రమ ఏర్పాటుకు ప్రోత్సహించాలన్నారు. సెప్టెంబర్ 25 నుండి నేటి వరకు వివిధ శాఖల అనుమతుల కోసం 1,495 ధరఖాస్తులు రాగా 1,467 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, మరో 243 ధరఖాస్తులు పరిష్కరించవలసి ఉందన్నారు. పిఎంఈజీపి పథకం 2025-26 కింద యూనిట్ల స్థాపన మంజూరు కొరకు 2025 అక్టోబర్ 30 వరకు 189 దరఖాస్తులను బ్యాంకులకు పంపడం జరిగిందని, 63 యూనిట్లు బ్యాంకులు మంజూరు చేయడం జరిగిందని, బ్యాంకుల వద్ద పెండింగ్ లో 117 దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ర్యాంపు పథకంలో భాగంగా జిల్లాలో అక్టోబర్ వరకు 20 ఉద్యమ్ వర్క్ షాపులు నిర్వహించడం జరిగిందన్నారు. 3 యూనిట్లకు ఇన్సెంటివ్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సింగిల్ విండో పథకం కింద సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 29 వరకు అందిన అన్ని దరఖాస్తులకు అనుమతులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఏపీఐఐసీ డి.జెడ్.ఎం స్వామి, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పారావు, ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వాతి, భూగర్భ జలాల శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు పరిహారం అందేనా..?

**మొదటిపేజి తరువాయి**

ఏఒక్క రైతు పరిహారం అందకుండా మిగిలి పోకూడదు అని కోరింది. అయితే హడావిడి అధికారులు, సిబ్బంది ఇప్పటికే రంగం లో దిగినా ఇంకా సర్వే పూర్తి కాలేదు.దీనికి తోడు ఇంతకుముందు అయితే ఇన్ పుట్ సబ్ సబ్సిడీ అయినా అంతోకొంత వచ్చేది. మోంథా తుఫాన్ పరిణామాలు తరువాత ప్రభుత్వ పెద్దలు చేసిన హడావిడి తో చూస్తే పరిహారం చెల్లింపు ప్రక్రియలో మాత్రం కనిపించడం లేదని రైతులు ఇప్పటికే డీలాపడ్డారు.ఇదే సందర్భం లో మరో కొత్త విషయాన్ని కూడా లేవనేత్తుతున్నారు. పంట నష్టంపై అంచనా వేసినప్పుడు..ఇక ఆపంట విషయం పూర్తిగామరచి పోవాలని ఇంతకుముందు అధికారులు అంక్షలు పెట్టిన విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. విషయాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తెచ్చారు.ఈఅంశంలోజాగ్రత్త పడాలని ఇప్పటికేఅధికారులను అప్రమత్తం చేసినట్టు చెబుతున్నారు.ఏలూరు,పశ్చిమగోదావరి జిల్లాల్లో అత్యధికంగా వరి పంట దెబ్బతింది. ఏలూరు జిల్లాలో 6వేల హెక్టర్ లలో, పశ్చిమలో 8 వేల హెక్టర్ లలో పంట నష్టం జరిగినట్టు ఇప్పటికే అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.

**-జాప్యం చేయకండి -**పంట నష్టం అంచనా, పరిహారం సాధ్యమైనంత మేరత్వరగా పూర్తి చేశాలా చూడాలని రైతులు కోరుతున్నారు. కూటమి పక్ష నేతలు ఇదే డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రతి పక్ష వైసీపీ నాయకులు మాత్రం రైతులు కష్టాలు పాలయ్యారని అయినా ప్రభుత్వం మాత్రం నెమ్మదిగా ఉందని కస్సుబుస్సు లాడుతున్నారు.

## భారత్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు

**మొదటిపేజి తరువాయి**

భారత ఎంపీల బృందం పాల్గొన్నారు. మధ్యాహ్నం నార్వే ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో నార్వే డైరెక్టర్ ఫర్ చిల్డ్రన్ యూత్ అండ్ ఫ్యామిలీ ఎఫైర్స్ నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఎంపీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లింగ సమానత్వం కోసం నార్వే అనుసరించిన విధానాలు,అందులోఎదురైన సవాళ్లు, అమలుచేస్తున్న చట్టాలపై నార్వే అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా భారత బృందానికి వివరించారు.పర్యటనమూడోరోజు మంగళవారం భారత ఎంపీలునార్వేపార్లమెంట్‌ను సందర్శించారు.దేశ పార్లమెంట్ లో వివిధసభాసంఘాలతో సమావేశమయ్యారు. విదేశీ వ్యవహారా లు, సాంస్కృతిక, రక్షణ, పరిశ్రమలకు చెందిన స్టాండింగ్ కమిటీ సభ్యులతో జరిగిన సమావేశాల్లో పాల్గొన్న పుట్టా మహేష్ కుమార్ బృందం, పార్లమెంట్ సమావేశాలు జరిగే తీరును సభా గ్యాలరీల నుండి వీక్షించారు. నార్వేయన్ ఏజెన్సీ ఫర్ డెవలప్మెంట్ (నోరాడ్) ఆధ్వర్యంలో డిజిటల్ పబ్లిక్ గూడ్స్ అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో భారత ఎంపీల బృందం పాల్గొంది. ఈ సమావేశంలో మాట్లాడినఎంపీ పుట్టామహేష్ కుమార్ డిజిటలైజేషన్ ద్వారా భారతదేశంలో అమలు చేస్తున్న సేవలను వివరించారు.

## నూజివీడును విజయవాడ జిల్లాలో కలపండి

**మొదటిపేజి తరువాయి**

మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో చర్చించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.సదరు వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి కార్యాలయంలో అందచేయటం జరిగింది.మంత్రులను కలిసినవారిలో ఫోరమ్ ప్రతినిధులు సయ్యద్ ఫరూక్, మల్లెపూడి రాజశేఖర్ సబ్బినేని శ్రీనివాస్, పి.వి.కుమార్,గొల్లపూడి రవిబాబు పాల్గొన్నారు.

## వృద్ధులకు కేక్ తినిపించిన జిల్లా ఎస్పీప్రతాప్ శివ కిషోర్

**మొదటిపేజి తరువాయి**

అందచేశారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందు తున్న వృద్ధులకు భోజనాన్ని వడ్డించి స్వీట్లు తినిపించారు. వారంతా జిల్లా ఎస్పీ ఆయురారోగ్యాలతో మరిన్ని మంచి సేవలు జిల్లా ప్రజలకు చేయాలని దీవించారు.

## నేడు అభయాంజనేయ స్వామి వారి చతుర్ధ వార్షికోత్సవం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం పట్టణంలోని గంగానమ్మ గుడి లేఔట్ కాలనీ పేరంపేట రోడ్డులో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి చతుర్ధ వార్షికోత్సవాలను ఈనెల 5వ తేదీ బుధవారం నిర్వహించనున్నామని ఆలయ ధర్మకర్తలు మొగిలినీడు బ్రదర్స్, అమ్మ నిలయం,గ్రామ పురోహితు లు ఆనిపెద్ది ఫణిశర్మ మంగళవారం తెలిపారు. ఆలయ కమిటీ నిర్వహకులు మొగిలినీడు శ్యాం సుందర్ మాట్లాడుతూ బుధవారం ఉదయం 6 గంటల నుండి స్వామివారికి విశేష పూజలు జరుగుతాయని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు కార్తీక మాస అన్న సమారాధన, సాయంత్రం 6 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవము అనంతరం గ్రామోత్సవం (ఊరేగింపు) ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

# రెండో రోజు పామాయిల్ రైతుల ఆందోళన

- తాత్కాలికంగా కాటా మూసివేత
- గెలల గ్రేడింగ్ విషయంలోనూ చర్చలు



కామవరపుకోట,మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని కొత్తూరు గాద్రేజ్ పామాయిల్ గెలల కాటా తూకంలో మోసం జరుగుతోందంటూ సోమవారం సాయంత్రం నుంచి రైతులు ఆందోళన చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ ఆందోళన మంగళవారం మధ్యాహ్నం వరకు కొనసాగింది. చివరకు గాద్రేజ్ ఫ్యాక్టరీ మేనేజర్ రామ్మోహన్‌రావుతో పాటు పలువురు అధికారులు వచ్చి ఆందోళన చేస్తోన్న రైతులతో విడతల వారీగా చర్చించారు. మంగళవారం కూడా కంపెనీ ఉద్యోగుల సమక్షంలోనే కాటా చెక్ చేసిన క్రమంలో టన్నుకు 10 కేజీలు తక్కువగా చూపించిన విషయాన్ని రైతులు ఫ్యాక్టరీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే గెలల గ్రేడింగ్ విషయంలో ఫ్యాక్టరీ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులు కాటాల వద్దకు తీసుకు వచ్చిన గెలలను ఏరేస్తున్నారని కూడా రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. చివరకు ఫ్యాక్టరీ అధికారులు కాటాను క్వాలిటీ అధికారులు, సేల్ ఆఫీసర్ సమక్షంలో తనిఖీ చేసి లోపాలు సరిచేసే వరకు మూసివేసి ఉంచాలని నిర్ణయించారు. రైతుల సమక్షంలో కాటాను పూర్తిగా వెరిఫైచేసిసీల్‌వేశాక తిరిగి ప్రారంభించాలని రైతులు కోరారు. అప్పటి వరకు కాటాను మూసివేయడం జరుగుతుందని ఫ్యాక్టరీ అధికారులు స్పష్టం చేశారు.దీనిపై గురువారం స్థానిక ఫామాయిల్ రైతులు, పెద్దలు, అధికారుల సమక్షంలో సమావేశం నిర్వహిస్తారని విశ్వసనీయంగా తెలిసింది. గాద్రేజ్ కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ మాట్లాడుతూ రైతులకు, ఫ్యాక్టరీ అధికారులకు మధ్య గెలల గ్రేడింగ్ అంశంతో పాటు కాటా అంశం.. రైతులకు సంబంధించిన అంశాలపై చర్చలు జరిగాయన్నారు. కాటా సరిచేసే వరకు రెండు రోజుల పాటు కాటాను ఆపివేస్తున్నామన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు మేధా స్కూల్ విద్యార్థులు ఎంపిక










కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ : జిల్లాస్థాయి ఆటల పోటీలకు మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు విద్యాసంస్థల అధినేత నల్లూరి మధు ఒక ప్రకటనలో తెలిపారు. తమ స్కూల్ విద్యార్థులు జంగారెడ్డిగూడెంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అండర్ 14 విభాగంలో 100 మీటర్లు 400 మీటర్లు పరుగు పందెంలో పాల్గొన్న తమ విద్యార్థులు ఏ. సోమశేఖర్, బి. ధరణి జిల్లా స్థాయికి అర్హత సాధించారని, అండర్ 14 షాట్ ఫుట్‌లో ఎస్ శ్రీవల్లి అర్హత సాధించినట్లు మధు తెలిపారు.

నేడు పెదవేగిలో జరిగే జిల్లాస్థాయి ఆటల పోటీలలో విద్యార్థులు పాల్గొననున్నట్లు మధు తెలియజేశారు.

తమ పాఠశాల నుంచి విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక అవటం ఎంతో ఆనందంగా ఉందని మధు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ధనరాజ్, పిఈటిలు వి. శ్రీనివాస్, ఎస్. ప్రియదర్శిని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపిక కాబడిన విద్యార్థులను పలువురు అభినందించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: అర్హులైన పేదలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐటీడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు. మండలంలోని వీరమద్ది గూడెం గ్రామంలో మంగళవారం జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతు న్నారని అన్నారు. అనంతరం మండలంలోని విప్పలపాడు గ్రామ సమీపంలో ఉన్న ఐటిఐ కాలేజీని పిఓ నాయక్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఆయన తోపాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు



పెనుమంట్ర,మేజర్ న్యూస్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా, పెనుమంట్ర మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం హాల్లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు జామాను రామలక్ష్మణరావు మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థి బృందాలు ఉత్సాహంగా పరీక్షలో పాల్గొన్నాయి. తదుపరి ప్రకటించిన ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాముదూరు విద్యార్థులు డి.వెంకట కృష్ణ ప్రియ, కే.హర్ష ప్రియ,వి.గురు సత్య శివ,గురువు విజయ ఇంగ్లీష్ స్కూల్ విద్యార్థులు జె.షణ్ముఖ ప్రియ,ఏ.నికిత,టి.దివ్య సత్య ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి చెకుముకి పరీక్షకు అర్హులయ్యారని ప్రకటించారు.పరీక్షలో పాల్గొన్న అన్ని స్కూల్స్ విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ప్రథమంగా నిలిచినందుకు సర్టిఫికెట్లు అందజేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ తరపున ప్రతి విద్యార్థికి చెకుముకి మాసపత్రికను బహుమతిగా ప్రదానం చేశారు. చెకుముకి ప్రశ్నాపత్రాన్ని మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. శ్రీదేవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జామాను రామలక్ష్మణ రావు ప్రసంగించారు. మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు , పెనుమంట్ర మండల చెకుముకి కన్వీనర్ చింతపల్లి ఉదయ్ కిరణ్ సమన్వయంతో పాల్గొన్నారు.

## వైసిపి ఇంచార్జ్ కంభం విజయరాజుకు మండల నేతల పరామర్శ




కామవరపుకోట, మేజర్‌న్యూస్: చింతలపూడి నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజును మంగళవారం కామవరపుకోట మండల వైసీపీ నాయకులు పరామర్శించారు. విజయరాజు ఇటీవలే కోయంబత్తూరులో శస్త్రచికిత్స చేయించుకుని ఏలూరులో స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల వైసీపీ నేతలు విజయరాజును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. విజయరాజును పరామర్శించిన వారిలో సాగిపాడు ఎంపిటిసి బూరుగు శ్రీను, రామన్న పాలెం ఉప సర్పంచ్ నార్ని సతీష్,జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొమ్మిన నరేష్,ఆడమిల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దిపాటి భీమేశ్వరావు, సాగిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు వేల్పూరి మురళి కృష్ణ, నల్లమిల్లి మోహనరావు, సిద్దబత్తుల రమేష్, కానూరు రామయ్య, నార్ని శివయ్య, వేముల రామకృష్ణ, రాజులపాటి సాయి బాబు,నెక్కలపూడి షణ్ముఖ్, కొక్కొండ శ్రీను, అశోక్, వాడపల్లి ప్రసాద పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మానస విద్యార్థుల ప్రతిభ



భీమడోలు,మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భీమడోలు హై స్కూల్ వేదికగా మంగళవారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి విభాగాల వారీగా ప్రథమ స్థానాలను దక్కించుకున్నారు. జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. భీమడోలు హైస్కూల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, సీనియర్ స్కూల్ సహాయకులు సుల్తాన్ అహ్మద్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు కౌశల్ ఆన్లైన్ పరీక్షలు నిర్వహించారు. ఇదే క్రమంలో మండల స్థాయిలో ప్రైవేటు,ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేరువేరుగా చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విభాగంలో గుండుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం దక్కించుకున్నారు. ఇక ప్రైవేటు పాఠశాల ల పరంగా భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి అన్నే సుమన సాయి శ్రీ, 9వ తరగతి విద్యార్థి తన్నీరు జ్యోతి విజయ శ్రీరామ్, 8వ తరగతి విద్యార్థి వెన్నెల వర్షిత్ ఆయా విభాగాలలో ప్రథమ స్థానాలను దక్కించుకున్నారు. వీరందరూ చెకుముకి. టాలెంట్ టెస్ట్ జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించాలని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భీమడోలు పాఠశాల చెందిన సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొని నిర్వాహకులకు సహకరించారు.

## శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయ ఆదాయం రూ.3,77,641లు



పాలకొల్లు,మేజర్ న్యూస్: పట్టణంలో వేం చేసి ఉన్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం రోజు శ్రీ స్వామి వారి అభిషేకం టికెట్స్ వగైరాలపై ఆదాయ వివరములు ఈ విధంగా ఉన్నాయి. 3లక్షల 47 వేల 116 రూపాయలు అమ్మకము లడ్డు ద్వారా వచ్చిన ఆదాయం 30,525 రూపాయలు వెరశి మొత్తం 3,77,641లు భక్తులు సమర్పించిన కానుకలు అని కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాస్ తెలిపారు.

# తుఫాను బాధితులకు కూటమి ప్రభుత్వం చేయూత



– బొమ్మల తయారీ కార్మికులకు రూ.3వేలు చొప్పున అందించిన ఎమ్మెల్యే

**ఏలూరు,మేజర్‌న్యూస్:** తుఫాను ప్రభావంతో నష్టపోయిన వారికి కూటమి ప్రభుత్వం చేయూత అందిస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారితో పాటు భారీ వర్షాలు కారణంగా పని దినాలు నష్టపోయిన పేదలకు కూడా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. మినీ బైపాస్ రోడ్ లో గుడారాలు వేసుకుని బొమ్మలు తయారు చేసుకుంటూ జీవిస్తున్న పేదలు ఇటీవల భారీ వర్షాలకు ఉపాధి కోల్పోయారు. పనులు లేక నానా అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బడేటి చంటి పెద్ద మనసుతో స్పందించారు. ఇప్పటికే వారికి నిత్యవసర సరుకులు అందించగా మంగళవారం ఒక్కొక్క కుటుంబానికి 3వేలరూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈసందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ పేదలు ఎవరు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అవసరమైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగానే పని దినాలు కోల్పోయిన బొమ్మల తయారీ కార్మికులకు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గాయత్రి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి,నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, క్లస్టర్ ఇంచార్జ్ పిఎన్ఆర్ నాగేశ్వరరావు,డివిజన్ కార్పొరేటర్ గూడూరిదుర్గాప్రసాద్,డివిజన్ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ కప్పా ఉమామహేశ్వరరావు, డివిజన్ నాయకులు ఆకుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించాలి



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొం దించేందుకు చిన్నతనం నుండి సైన్స్ పై అవగాహన కల్పించాలని మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ నరేంద్ర రాయ్ అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోర్సా సుబ్బలక్ష్మి, జనవిజ్ఞాన వేదిక జిల్లాకమిటీ మెంబర్ గుర్రం గంగాధర్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ నరేంద్ర రాయ్ మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం ఎంతో కీలకమని అందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి మాట్లాడుతూసమాజాభివృద్ధికిసైన్స్ఎంతో దోహదపడు తుందని తెలిపారు. ఈ పోటీల్లో మండలంలోని మొత్తం 11ఉన్నత పాఠశాలలకు చెందిన 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో తెల్లవారిగూడెం గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాలకు చెందిన చోడెం ఊహ,చవలం విజయ శ్రీ,పోశం అను మొదటి బహుమతి ,సాధించారు. అంతర్వేది గూడెం గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థులు వెట్టి మంగరాజు,కొవ్వాసు మోహన్,పట్ల నాగబాబు ద్వితీయ బహుమతి సాధించారు. గెలుపొందిన వారికి మెమెంటో,ప్రశంసాపత్రం,మెడల్ అందజేశారు. విజయం సాధించిన విద్యార్థులు ఈనెల 23వ తేదీన ఏలూరులో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యి నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ మెంబర్ గుర్రం గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అయినపర్తి ఏసుదాసు,పైడా కనకదుర్గ, మల్లవెల్లి గణేష్ మండలంలోని సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు నర్సాపురం విద్యార్థిని ఎంపిక



**నరసాపురం, మేజర్ న్యూస్ :** జాతీయస్థాయి టెన్నిస్ పోటీలకు పట్టణములోని 24వ వార్డుకు చెందిన గోడి స్పార్క్ ఏంజలిన్ ఎంపిక అయ్యారు. స్థానిక జెసికెల్లి స్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఈమె స్థానిక సబ్ కలక్టర్ ప్రాంగణంలో ఉన్న పోలిశెట్టి సీతారామయ్య టెన్నిస్ కాంప్లెక్స్ నందు గత మూడు సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేస్తుంది. 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్, రాష్ట్ర స్థాయిలో ఈ నెల మూడో తేదీన శ్రీకాళహస్తిలో జరిగిన లాన్ టెన్నిస్ క్రీడ పోటీలు 2025లో, అండర్ 14 బాలికల రాష్ట్రస్థాయి మూడవస్థానం సాధించిన స్పార్క్ ఎంజిలీనా డిసెంబర్ నెలలో హర్యానాలో రాష్ట్రం రోహటాక్‌లో జరగబోయే జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు ఎంపికైనారు. పట్టణంలో జెసికెలె స్కూల్లో తొమ్మిదో తరగతిచదువుతున్నది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల ఈస్థాయికి చేరుకున్నా నని, భవిష్యత్తులో మరింత ఉన్నతశిఖరాలకు చేరుకొని ఈ రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలన్నదే తన సంకల్పం అని తెలిపారు.

# వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరిని కలిసిన బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి 'చింతపల్లి '



**నర్సాపురం,మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులైన బహుజన నాయకుడు చింతపల్లి గురుప్రసాద్ వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు గురుప్రసాద్ మాట్లాడుతూ తనకు అప్పగించిన కీలక బాధ్యతలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పార్టీ బలోపేతానికి, రాష్ట్రంలో బీసీ వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. మంగళవారం ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వర్గాల్లో పార్టీకి తిరిగి పునర్వైభవం తీసుకువచ్చేందుకు శాయశక్తులా పనిచేస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయాల పట్ల వాడవాడలా తిరిగి ప్రచారం చేస్తానన్నారు. అనంతరం ?ముదునూరి ప్రసాదరాజునూతనంగా నియమితులైన చింతపల్లి గురుప్రసాద్ ను అభినందించి, ఆయనకు పార్టీ తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోచెంగల్వల బ్రహ్మం,బొక్క సహదేవుడు, అడిదల శరత్, ఉంగరాల రాజేష్, వీరవల్లి గోపి, మేనసత్తి నరేష్ తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థులకు రోటరీ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ



**కొయ్యలగూడెం రూరల్, మేజర్‌న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సిద్ధార్థ హై స్కూల్ వద్ద నేత్ర పరీక్షలు నిర్వహించారు. కొంతమంది విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్లుగా కళ్ళ డాక్టర్ చక్రవర్తి గుర్తించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో లోపాన్ని గుర్తించిన 11మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళు ఉచితంగా ఇవ్వడం జరుగు తుందని క్లబ్ అధ్యక్షుడు మాదేటి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఐ.రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ జి. ఆనందరావు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ శర్మ, క్యాంప్ చైర్మన్ యతం. సత్యనారాయణ, దారం.సత్తిరాజు,మజ్జి.సూరిబాబు, మద్దు.గోపాలకృష్ణ, బోనగిరి. పాపారావు, అడపా. సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

## నెలమూరులో ఎస్సీ ఏరియాలో సిసి రోడ్ నిర్మాణం



**పెనుమంట్ర ,మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆదేశాల మేరకు పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామం ఎస్సీకాలనీ 9,10వ వార్డులలో గోనమండ ఆదిమూర్తి ఇంటి నుండి ఎంపీపీ స్కూల్ స్పెషల్ ఎస్సీ ఏరియాలో సిసి రోడ్ నిర్మాణం కొరకు మండల పరిషత్ 15వ ఆర్థికసంఘం నిధుల గ్రాంట్‌నుండి కేటాయించ బడిన 5 లక్షల రూపాయలతో మంగళవారం పనులు ప్రారంభించామని గ్రామసర్పంచ్‌కుచర్లపాటి మంగతా యారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు వెంకటపతి రాజు, పంచాయతీ సెక్రెటరీ వేదాల పవన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్ బాబు,మండల జనసేన పార్టీ అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్,మాజీ సర్పంచ్, ఆలమూరు సొసైటీ చైర్మన్ కోయ నాగ పోతురాజు, నాయకులు కొండేటి నాగరాజు, జనరల్ సెక్రటరీ కొండేటి సూర్య నారాయణ, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు తోడేటి రాబిన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రబీ సీజను పొలం పిలుస్తోంది ప్రారంభం : ఏవో భవాని



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** 4వ తేదీ నుండి రబి సీజనుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభమైనదని మండల వ్యవసాయాధికారి జె.భవాని తెలిపారు. పొలంపిలుస్తోంది కార్యక్రమములో భాగముగా కనసానపల్లి అడవినెక్కలం గ్రామములలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా అడవినెక్కలం పొలం పిలుస్తోంది కార్యక్రమములో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ వరిలో మానిపండు తెగులుతో అప్రమత్తముగా వుండాలని,ఈ తెగులు ఆశించిన వరిలో అండాశయములో శిలింద్రము పెరుగుదల వలన ఆకుపచ్చ రంగు ముద్దగా అభివృద్ధి చెంద,పసుపు రంగులోకి మారి చివరకు నల్లబడిపోతుందని,పూత దశలో గాలిలో తేమ ఎక్కువ శాతం వున్నా,మంచు లేదా మబ్బులతో కూడిన వర్షపు జల్లులలో ఈ తెగులు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1 మి.లీ. లేదా కార్బండిజమ్ 1 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో పిచికారీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మాదల వీరయ్య,రైతులు మాదల బ్రిటిష్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాల్లో ప్రభుత్వం భరోసా : విప్ వినాయకర్,కొత్తపల్లి, రామరాజు



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టానికి గురైన పట్టణంలోని పీచుపాలెం,మండలంలోని లక్ష్మణేశ్వరం, పాత నరసాపురం, గొంది గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను మంగళవారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, టిడిపి ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు పంపిణీ చేశారు. తుఫాను ప్రభావిత కుటుంబాలతో పాటు వేట నిషేధం కారణంగా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు కూడా బియ్యం, కందిపప్పు, పంచదార, వంటనూనె, ఉల్లిపాయలు, బంగాళదుంపలువంటి నిత్యావసర సరుకులు అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, ప్రజల కష్టాల్లో ప్రభుత్వం భరోసాగా ఉంది. తుఫాన్ నష్టాన్ని ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి సహాయం అందించడమే మా ధ్యేయం అనిఅన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ,రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజు,జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు,ఏఎంసీ చైర్మన్‌జక్కం శ్రీమన్నారాయణ ,పట్టణ మండల అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు,ఆకన చంద్రశేఖర్ ,బొమ్మిడి కృష్ణమూర్తి కుమారి, దేశినీడి గంగాధర్ ,తోట అరుణ, కొప్పద కృష్ణవేణి, వాతాడి రమేష్, ఇంటి మురళి, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# 45 మందికి రూ.17,69,739 సిఎం సహాయ నిధి చెక్కులు



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : ఆచంట నియోజకవర్గంలో దారిద్ర్య రేఖ దిగువనున్న పేద వర్గాలకు సంబంధించి, అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన నాలుగు మండలాలకు చెందిన 45మంది బాధిత లబ్ధిదారులకు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చెక్కులు అందజేశారు. రూ.17,69,739 నగదు విలువ గలచెక్కులను కొమ్ముచిక్కాల ఆఫీసులో మంగళవారం పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కూటమి పార్టీకి చెందిన మండల,గ్రామ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు .

# స్నేహాలు, బంధుత్వాలకు పునాది వన సమారాధన

**- ఎమ్మెల్యే రాధాకృష్ణ సతీమణి కృష్ణ తులసి**





ఇరగవరం మేజర్ న్యూస్ : స్నేహాలు, బంధుత్వాలకు పునాది వేసి తద్వారా మంచి వాతావరణాన్ని పెంచే విధంగా కార్తీక వన సమారాధనలు ఉపయోగపడతాయని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి ఆరిమిల్లి కృష్ణ తులసి అన్నారు.

మంగళవారం కొమరవరం వాసవి నగర్‌లో కొల్లూరి లక్ష్మీనారాయణ గుప్తాఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య కార్తీక వన సమారాధనతో పాటు తణుకు పట్టణంలోని చరణ్ టైలర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వన సమారాధనలు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.

కుటుంబ సభ్యులు, స్నేహితులు ఒకచోట చేరి ఆట పాటలతో ఉల్లాసంగా గడపడం ద్వారా బంధాలు మరింత బలపడతాయని చెప్పారు.

ఎమ్మెల్యే రాధాకృష్ణ ఎన్నికల ప్రచారాన్ని ఆర్యవైశ్యులతో ప్రారంభించి అఖండ మెజారిటీతో గెలుపొందాలని ఈ సందర్భంగా కృష్ణ తులసి గుర్తు చేశారు.

# జిల్లా పోటీలకు ఎంపికైన విద్యార్థులు



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మండల స్థాయిలో జరిగిన పోటీలలో మండల పరిధిలోని 7 పాఠశాల విద్యార్థులు పాల్గొనగా హిల్ పారడైజ్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం,ఆగిరిపల్లి హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లాకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి 2 కే ఆనంద్ కుమార్, ప్రధానోపాధ్యాయులు పి.పుష్పలత తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తగిన సూచనలుఇస్తూ, నెలాఖరులో ఏలూరు జిల్లాలో జరిగే పోటీలలో పాల్గొన్నాటారని అన్నారు. జన విజ్ఞాన వేదిక సమన్వయకర్త కలపాల అజరయ్య (లెక్కల ఉపాధ్యాయులు ఈదులగూడెం)ఈపరీక్షలునిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటి చూపు కోల్పోయిన కేశవరావుకు ఆపరేషన్ చేయించిన మానవత



పెనుమంట్ర,మేజర్‌న్యూస్ : కంటి చూపు కోల్పోయి అంధత్వంతో చాలా కాలంగా బాధపడుతున్న పండిత విల్లూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు తమ్మినీడి కేశవరావు కు మార్టేరులోని మండల మానవతా ప్రతినిధులు ఆపరేషన్ చేయించి కంటి చూపు తెచ్చి,మానవత్వం చాటు కున్నారు. సోమవారం ఆయనకు పాలకొల్లులోని అమరావతి ఐ హాస్పిటల్‌లో ఉచిత కంటి ఆపరేషన్ చేయించారు.ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల కేశవరావు కుటుంబ సభ్యులు, మానవత సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా కేశవరావు మాట్లాడుతూ చూపు లేక దుర్భర జీవితం గడుపుతున్న తనకు కంటి ఆపరేషన్ చేయించి చూపు అందించడం ద్వారా మానవత సభ్యులు తన జీవితంలో వెలుగులు నింపారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఛైర్మన్ కదలి సుబ్రహ్మణ్యం, ప్రెసిడెంట్ శిరం విశ్వ నాథం,జిల్లా మెంబర్ కొత్త సత్యనారాయణమూర్తి, సెక్రటరీ బండి ప్రసాద్,చిర్ల శ్రీనివాసరెడ్డి, కర్రికృష్ణారెడ్డి, బాణాల శ్రీనివాసరావు,పడాల జగన్నాథ్ రెడ్డి, ఎ.సత్య నారాయణ, చదువుల వెంకట నరేంద్ర, శ్రీనివాసుల మురళీ కృష్ణ తదితరుల పాల్గొన్నారు.

# ఆయుధ కర్మాగార డిపో ఏర్పాటును ఉపసంహరించుకోవాలి




కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఆయుధ కర్మాగార డిపో ఏర్పాటు ను బహిష్కరిస్తున్నామని ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బొగ్గవరపు బాబురావు పేర్కొన్నారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యా వేత్త అలుగు ఆనంద శేఖర్,వామపక్ష నాయకులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొయ్యలగూడెం మండలం గ్రామీణ ప్రాంతాలైన మంగపతిదేవిపేట, బోడిగూడెం, బర్మ్ ట్ నగరం,ఊట్ల గూడెం ,పరిసర ప్రాంతాలలో నేవీ ఆయుధ కర్మాగార డిపోను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలనుకోవడాన్ని విస్మరించు కోవాలని ఆయన అన్నారు. కనీసం గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇష్టమైతేనే ఆ ప్రాంతాలలో ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామసభ ఆమోదం లేకుండా భూసేకరణ చేస్తే భూ సేకరణ 2019 చట్టం ప్రకారం అది చెల్లదని అన్నారు.సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయ రాజు మాట్లాడుతూ పేదల పొట్ట కొట్టి ప్రాజెక్టులు ఏర్పాటు చేయవద్దని అన్నారు. ప్రజల కోసం సిపిఐ పార్టీ తరపున పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బాబూరావు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ అనే పేరు మీద అమిత్ షా నరేంద్ర మోడీ అమాయకపు గిరిజ ప్రజలను నక్సలైట్ అని ముద్ర వేస్తూ చంపేస్తున్నారని ఒక మనిషిని , మరొక మనిషి చంపే హక్కు ఎవరికీ లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి శుక్ల బోయిన రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె బాజీ, సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళింపుడి సుందర్రావు, వేమగిరి బుజ్జి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# సీఏలో ఘన విజయం సాధించిన శ్రీ సూర్య కళాశాల పూర్వ విద్యార్థి



నరసాపురం, మేజర్ న్యూస్: పట్టణంలోనిశ్రీ సూర్య జూనియర్ కళాశాల 2018-2020 బ్యాచ్ ఇంటర్మీడియట్ విద్యార్థి, లక్కు వారితోట గ్రామానికి చెందిన ఇంటి ఏడుకొండల కుమారుడు ఇంటి ప్రసాద్, నిర్విరామ కృషి చేసి,నేడు విడుదలైన చార్టర్డ్ అకౌంటెంట్ 2025 (సి ఏ) పరీక్షల్లో అతి చిన్న వయసులో అద్భుత విజయాన్ని సాధించాడు.మా విద్యార్థి ఇంటి ప్రసాద్, ఇంతటి ఘన విజయాన్ని సాధించినందుకు శ్రీ సూర్య విద్యా సంస్థల చైర్మన్ ఘంటసాల సూర్యనారాయణ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీ సూర్య కళాశాల అకడమిక్ అడ్వైజర్ బి రామచంద్ర రెడ్డి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఏ ఆర్ ఎస్ కుమార్, డాక్టర్ కె. జానకిరామ్, డాక్టర్ ఫాజిల్, డాక్టర్ ఆర్. సతీష్,జె. సుబ్బారావు, ఎస్. వేణుగోపాల్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.పుల్లారావు, డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపల్ టీకృష్ణ గుప్తా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యు. లక్ష్మీకాంత్, అధ్యాపకులతోపాటు ఇతర అధ్యాపకులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన మద్ది క్షేత్రం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంనకు స్వామివారి దర్శనార్థం సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తమలపాకులు నాగవల్లి దళములతో అష్టోత్తర పూజలను అన్నప్రసాదాలను వాహన పూజలను జరుపుకున్నారు ఉసిరి చెట్టు వద్ద కార్తీక దీపాలను వెలిగించారు మధ్యాహ్నం 3గంటల వరకు విచ్చేసిన భక్తులకు సుమారు 12 వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.దేవస్థానంకు వివిధ సేవల రూపేణా రూ. 6లక్షల1వెయ్యి 570 లు ఆదాయం వచ్చింది. దేవస్థానం నందు లక్కవరం గ్రామస్తులు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. భక్తుల రద్దీ దృష్ట్యా జంగారెడ్డిగూడెం సీఐ ఎంవి సుభాష్ ఆధ్వర్యంలో లక్కవరం,జంగారెడ్డిగూడెం, తడికలపూడి ఎస్ఐలు ఎస్.కె జబీర్,వరప్రసాద్,సిహెచ్ చిన్నారావు,జంగారెడ్డిగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ఎం కుటుంబరావు వారికి బస్సు ఏర్పాటు చేశారు. జంగారెడ్డిగూడెం అగ్నిమాపక సిబ్బంది,బొర్రంపాలెం పిహెచ్‌సి వారిచే మెడికల్ క్యాంపు ఇతర ఏర్పాట్లు చేశామని ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వాహణ అధికారిణి ఆర్.వి చందన తెలిపారు.

# కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ముస్తాబైన బాలా త్రిపుర సుందరి పీఠం

**– స్ఫటిక లింగ దర్శనానికి భారీ ఏర్పాట్లు**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం వీరంపాలెం నందు కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఉదయం 3 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో కొలువైయున్న ఆత్మ లింగేశ్వర నకు (స్ఫటిక లింగం) 12 నదీ జలాలతో విశేషంగా అభిషేకాలు జరగనున్నాయి.అనంతరం ఉదయం 6 గంటల నుండి భక్తులందరికీ ఉచిత స్ఫటిక లింగ దర్శనం ఏర్పాటు చేసినట్లు పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకట రమణ శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుడి ఆత్మలింగం గా చెప్పే స్ఫటిక లింగాన్ని కేవలం దర్శించడం ద్వారా విశేష ఫలితం కలుగుతుందని ఆత్మ స్వరూపం అంటే ఆత్మ ని చూడడమే గొప్ప విషయమని అటువంటి ఆత్మ స్వరూపంగా చెప్పే స్ఫటిక లింగాన్ని పవిత్రమైన రోజుల్లో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించే కార్తీక పౌర్ణమి మహా పర్వదినం రోజున భక్తుల కోరికపై దర్శనం ఏర్పాట్లు చేశామని తెలిపారు. వీటితో పాటు విశ్వేశ్వరునికి ఏకాదశి రుద్రాభిషేకం విశేష హెూమాలు ఆధ్యాత్మిక ప్రవచనలు భగవన్నామ సంకీర్తనలు జ్యోతిర్లింగ సహిత లక్ష దీపార్చన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విచ్చేసే భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు.

అన్ని డిపార్ట్మెంట్ల సూచనలతో, సహకారంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విశేషంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

తాడేపల్లిగూడెం నుండి వీరంపాలెంనకు కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా ఈనెల ఐదో తేదీ బుధవారం ప్రత్యేక బస్సులు నడపను న్నట్లు డిపో మేనేజర్ తెలిపారు అన్నారు. మంగళవారం సాయంత్రం ప్రాంగణాన్ని ఏర్పాట్లను తాడేపల్లిగూడెం ఎస్ఐ తమ సిబ్బందితో పర్యవేక్షించారు.

విచ్చేసే భక్తులకు సంతృప్తికరమైన ఏర్పాట్లు చేసామని భక్తులు పోలీస్ డిపార్ట్మెంట్తో సహకరిస్తే సులభంగా భగవంతుని దర్శనం పొందవచ్చునని అన్నారు. పీఠం ప్రతినిధి ఈమని శశి కుమార్ శర్మ, సందీప్ శర్మ ఆధ్వర్యంలో చేసినఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు.

# సమగ్ర పాఠశాల ఆరోగ్య అండ్ వెల్‌నెస్ కార్యక్రమంపై శిక్షణ




**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** డా॥బి.ఆర్. అంబేద్కర్ గురుకులములకు చెందిన 170 మంది సిబ్బంది నర్సులకు సంబంధించి సమగ్ర పాఠశాల ఆరోగ్య,వెల్‌నెస్ కార్యక్రమ పై రెండు రోజుల నివాస శిక్షణా శిబిరం నవంబర్ 3,4 తేదీలలో అగిరిపల్లి మండల పరిధితోటపల్లి గ్రామం హీల్ పరడైజ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర సామాజిక సంక్షేమ,వృద్ధుల సంక్షేమ,సచివాలయ అండ్ గ్రామ వాలంటీర్ శాఖల మంత్రి డా.డొల్ల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ నర్సుల నైపుణ్యాభివృద్ధి కోసం నిర్వహించిన,ఈ శిక్షణ ద్వారా నివారణే ఉత్తమ వైద్యం అనే భావనను అమలులో పెట్టాలని సూచించారు.

వైద్య పరికరాలు (హెచ్బి మీటర్, గ్లూకోమీటర్) సమర్థవంతంగా వినియోగించాలనీ,విద్యార్థుల తల నుంచి కాలి వరకు ఆరోగ్య పరిశీలనలు నిర్వహించాలని, సమయానుకూల నివేదికల ద్వారా 37 మంది విద్యార్థుల ప్రాణాలు రక్షించగలిగామని అన్నారు.కార్యదర్శి డా ప్రసన్న వెంకటేశ్ వి.మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, వ్యక్తిగత స్థలం పట్ల అవగాహన కల్పించాలనీ, చైల్డ్ హెల్ప్‌లైన్ (1098), చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ సమాచారం పోస్టర్ల రూపంలో ప్రతి సంస్థలో ప్రదర్శించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి యునిసెఫ్ ఆరోగ్య నిపుణురాలు డా.సలీమా భాతియా,ఎయిమ్స్ మంగళగిరి రిజిస్ట్రార్ డా.ఎస్.సత్య నారాయణ,, డా.రాజీవ్ అరవిందాక్షన్ తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం స్థాపనకు ఫ్లాష్ శ్రీనివాస్ హామి






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఫ్లాష్ 'సమ్మేళనం' సంస్థల ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి వారి జయంతి కార్యక్రమం స్థానిక పిఎస్ఆర్ కళ్యాణ మండపం లో ఆదివారం సాయంత్రం వైభవంగా జరిగింది. వచ్చే ఆరాధన నాటికి ఏలూరు నగరంలో వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ స్థాపనకు కృషిచేస్తామని ఫ్లాష్ శ్రీనివాస్ హామి ఇచ్చారు.విగ్రహ నిర్మాణానికి తనవంతు 10వేల రూపాయలు విరాళాన్ని బ్రహ్మంగారి ఆలయ కమిటి చైర్మన్ దాకోజు పార్వతీ వర ప్రసాద్ ప్రకటించారు.పలువురు ఆధ్యాత్మిక వేత్తలు వీరబ్రహ్మేంద్రస్వామి వారి చరిత్ర వారి సిద్ధాంతాలు మహిమల గురించి ప్రసంగించారు.

తొలుత ముఖ్య అతిధులు బడేటి వెంకట్రామయ్య,ఏలూరు డవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ సాంబశివరావు.

టిడిపి నాయకులు చోడే వెంకటరత్నం తదితరులు పండితులు వేద మంత్రోచ్ఛారణ మధ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా ఫ్లాష్ శ్రీనివాస్ మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి వంటి మహనీయుడు జన్మించిన విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి సమాజం తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వారిని గౌరవిస్తూ జయహెూ విశ్వబ్రాహ్మణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మనకళ్ళముందు ప్రస్తుతం జరుగుతున్న అనేక పరిణామాలు 400సంవత్సరాలనాడే చెప్పిన కాలజ్ఞాని మహిమాన్వితుడని కొనియాడారు. వీరబ్రహ్మేంద్రస్వామి భక్తులు ప్రముఖ సిద్ధాంతులు గొల్లపల్లి కామేశ్వరరావు, పతకమూరి బ్రహ్మేంద్ర ప్రసాద్, వీరభద్రాచార్యులు.తదితరులు బ్రహ్మంగారి త్వాలను ప్రబోధాలగురించి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ప్రధాన సంచాలకులు శివ శ్రీ మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి మానవాళి సరైన మార్గంలో నడవకపోతే ప్రకృతి శక్తుల బారిన పడక తప్పదని హెచ్చరించే అందుకే జరగబోయే ప్రళయాలు గురించి కాలజ్ఞానం వ్రాశారన్నారు.ఈకార్యక్రమంలో బిసినేత ఎల్ వెంకటేశ్వర్లు. లక్కోజు గోపి, విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం నాయకులు ,యలబాక కృష్ణ, పొట్నూరి శివరావు, సింహాద్రి భృంగాచార్యులు,లంకలపల్లి జగదీష్,కొత్తల శివకుమార్, స్వర్ణకార సంఘ నాయకులు, బొద్దూరి నాగు,చిట్టూరి త్రినాథ్,తుంపాల సాయి కృష్ణ.లక్కోజు వెంకటేశ్వర రావు, ఈశ్వర్ గ్రాఫిక్స్ సాయి.దాసోహం వెంకటేశ్వరరావు. ఫ్లాష్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు ముఖ్య అతిథులచే పలువురు విశ్వ బ్రాహ్మణ ప్రముఖులను సత్కరించారు.

# ఘనంగా లక్ష్మణేశ్వరం సొసైటీ చైర్మన్ పార్థసారధి పుట్టినరోజు వేడుక



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని లక్ష్మణేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చాగంటి పార్థసా రథి పుట్టినరోజు వేడుక అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం సొసైటీ కార్యాలయంలో పలు రాజకీయ పార్టీ నాయకులు, వ్యాపారులు, వివిధ సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీ సీఈవో ముదునూరు సత్యనారాయణ రాజు, అకౌంటెంట్ దాసరి శ్రీనివాస్, పుల పర్తి సత్యనారాయణ, కడలి వెంకటేశ్వర రావు, అల్లు నాగేంద్రబాబు, కైలా సాయిబాబా తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామికి లక్ష బిల్వార్చన



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి హనుమాన్ మాల ధారణ స్వాములు, మహిళా భక్తులు మంగళవారం లక్ష బిల్వార్చన పూజ నిర్వహిం చారు. పండితులు అర్చకులు కస్తూరి చిరంజీవి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి శర్మ మాట్లాడుతూ బుధవారం స్వామివారి ఆలయంలో లక్ష దీపార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మంగళవారం స్వామి వారికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసంలో లక్ష సింధూరార్చన,లక్ష చామంతి పూజ,తమలపాకుల పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కోల ధర్మరాజు, కొప్పుల అన్నవరం, మాల ధారణ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల గాద్రేజ్ కంపెనీ నిర్లక్ష్య వైఖరిపై సీపీఐ ఖండన

**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** పామాయిల్ రైతులపై గాద్రెజ్ కంపెనీ వారు ఆనసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని సిపిఐ తీవ్రంగా ఖండిస్తోందని కామవరపుకోట మండల పార్టీ కార్యదర్శి టీవీఎస్ రాజు తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి ఫామాయిల్ పంట పండించి కాటాల వద్దకు గెలలు తీసుకువస్తేంటే సిబ్బంది రైతుల పట్ల గాద్రేజ్ కంపెనీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ .. సరైన సమాధానం కూడా చెప్పకుండా దురుసుగా వ్యవహరిస్తుండడం తీవ్రంగా ఖండిస్తున్నామని రాజు తెలిపారు. రైతుల పట్ల సిబ్బంది అనుసరిస్తోన్న వైఖరి నేపథ్యంలో గాద్రేజ్ కంపెనీ యాజమాన్యం తక్షణమే వారిపై చర్యలు తీసుకుని రైతుల పట్ల గౌరవభావంతో మెలగాలని ఆయన సూచించారు. అలాగే రైతులకు ఫామాయిల్ దిగుబడి, ఉత్పత్తులు ఎక్కువ వచ్చేలా కంపెనీ చర్యలు తీసుకోవాలని టీవీఎస్ రాజు కోరారు.

## బిజెపి నేత లక్ష్మణ స్వామి పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు ,రొట్టెలు పంపిణీ



**పాలకొల్లు, మేజర్‌న్యూస్ :** స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకుడు,కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్ రావూరి లక్ష్మణ స్వామి పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛ సేవా భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు ,రొట్టెలు పంపిణీ చేశారు. ఆయన ప్రతి పుట్టినరోజుకు సేవా కార్యక్రమాలు చేపడు తున్న సందర్భంగా మంగళవారం, స్వచ్ఛ సేవా భారత్ ట్రస్ట్ సభ్యులు నాళం బాబీ,చెరుకూరి శ్రీనివాస్,పసుపులేటి రాజేష్ ఖన్నా,వేరుకొండ దుర్గాప్రసాద్,కోరాడా సూరిబాబు జడ్డు రామ కృష్ణ, వీరాజీ,పతంజలి, రేపాక మహేష్ యడ్ల జగన్నాధం,వల్లభూ ప్రసాద్,చేగొండి బాబీ,రేకపల్లి విజయ్,పడవల ఉమా,పూలఘం శ్యామల గౌరీ,ఇస్సాకు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అపస్మారక స్థితిలో ఉన్న వివాహిత యువతిపై దుష్ప్రచారం





### - వివరాలు వెల్లడించిన డిఎస్‌పి శ్రావణ్ కుమార్,సిఐ అశోక్ కుమార్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు 2వ టౌన్ 12 పంపులు సెంటర్ వద్ద సోమవారం అర్ధరాత్రి అపస్మారక స్థితిలో యువతి పడి ఉంది. 112 కు ఫోన్ తో 2టౌన్ సిఐ అశోక్ కుమార్ స్వయంగా ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె వివరాలను లభించాయని ఏలూరు డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ మంగళవారం మీడియా కు తెలిపారు. నగరంలోని డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి శ్రావణ్ కుమార్ మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు నగరంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో 112కు పోలీసులకు గుర్తు తెలియని బాలిక అపస్మార స్థితిలో పడి ఉందని ఫోన్ కాల్ వచ్చింది వెంటనే రెండో పట్టణ సీఐ అశోక్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి వెళ్లి అపస్మార్క స్థితిలో పడి ఉన్న బాలికను ఆయన జీపులో స్వయంగా ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఆమెకు అపస్మార్క స్థితి నుండి మేలుకోరలేదు అయితే అప్పటికి ఆమె బాలిక లేదా యువత వివాహిత అనే అంశాలపై పోలీసుల వద్ద కూడా స్పష్టత లేకుండా పోయింది ఆమె ప్రైవేట్ పాఠశాల యూనిఫామ్ ధరించి ఉండటంతో అందరూ ఆమె మైనర్ బాలిక అని పొరపాటు పడ్డారు. మైనర్ బాలిక అపస్మారపు స్థితిలో ఉందని వార్త చుట్టుపక్కల వ్యాపించింది మంగళవారం ఉదయం ఆమె స్పృహలోకి వచ్చిన తర్వాత తన వివరాలు తెలిపింది. తనది నల్లజర్ల మండలం దూబచర్ల అని,తనకు వివాహం అయిందని, 6 నెలల వయసు కలిగిన చిన్నారి కూడా ఉందని తెలిపింది. తన పేరు యమున అని తన తల్లిదండ్రులు తాము దోబచర్ల సమీపంలో డేరాలు వేసుకొని సంచార జీవనాన్ని గడుపుతామని తెలిపింది ఈ సందర్భంగా డిఎస్పి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ యమునకు వివాహం జరిగిందని ఆమెకు చిన్నారి సంతానం కలగన ఆమె ఆరు నెలల చిన్నారికి అనారోగ్యం కారణంగా ఆమె ఏలూరు నగరానికి వారి తల్లిదండ్రులతో కలిసి వచ్చిందని తెలిపారు. ఒంటరిగా ఓ మద్యం దుకాణానికి వెళ్లినట్లు గుర్తించామని తెలిపారు. అక్కడనుండి నడుచుకుంటూ 12 పంపులు సెంటర్‌కు వెళ్లిందని అక్కడే ఆమె ఫిట్స్ కారణంగా రోడ్డు పక్కన పడి అపస్మారక స్థితిలో ఉందని డిఎస్పీ తెలిపారు. అయితే స్థానికులు ఆమెకు మంచినీళు ఇచ్చే ప్రయత్నం చేశారని అప్పటికి ఆమె స్పృహలోకి రాకపోవడంతో 112 సమాచారం ఇచ్చారని తెలిపారు. అయితే కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆమెమైనర్ బాలికని,అత్యాచారానికి గురైందని అంటున్నారని అన్నారు. తాను 24 గంటలు ఫోన్లో అందుబాటులో ఉంటానని వారికి ఏవైనా వివరాలు కావాలంటే తనను నేరుగా అడగవచ్చునని ఆయన తెలిపారు. వారికి ఆమె మైనర్ బాలికని ఎవరు చెప్పారని, ఆమె వివాహిత అని డిఎస్‌పి స్పష్టం చేశారు. మహిళలకు సంబంధించిన అంశాలు ఎంత సున్నితమైన మని వాటి వివరాలు తెలుసుకుని మాత్రమే ఎవరైనా ప్రచారం చేయాలని ఆయన మీడియా ముఖంగా కోరారు

# జడ్.పి.హెచ్.ఎస్. విజయరాయి విద్యార్థుల పారిశ్రామిక పర్యటన






**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం, విజయరాయిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పారిశ్రామిక విద్య ప్రాధాన్యతను తెలుసుకునేందుకు ఎం,ఎస్ జాస్పర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టాటా మోటార్స్), ఎన్. హెచ్. లైన్, ఏలూరులో పర్యటించారు. పాఠశాల నుంచి 40 మంది విద్యార్థులు ఈ పారిశ్రామిక పర్యటనకు హాజరయ్యారు. ఉపాధ్యాయులు డి.ఎస్.హెచ్. శివ ప్రసాద్ సార్ (స్కూల్ అసిస్టెంట్ – ఇంగ్లీష్), షేక్ ఆరీఫ్ (వొకేషనల్ టీచర్) ,బి.శ్రీను (వొకేషనల్ కోఆర్డినేటర్) ఈ విద్యార్థి బృందానికి నాయకత్వం వహించారు.ఎం,ఎస్ జాస్పర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ వై.ప్రభాకర్ విద్యార్థులకు పరిశ్రమ పనితీరును, ఉత్పత్తి ప్రక్రియలను వివరంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రకమైన వృత్తి విద్యా కార్యక్రమాలు విద్యార్థులకు నిజ జీవిత అనుభవాన్ని అందించి,ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని, వృత్తి విద్య ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులు ఈ పర్యటన ద్వారా పరిశ్రమ నిర్వహణ, సాంకేతిక అంశాలపై విలువైన సమాచారాన్ని తెలుసుకున్నారని తెలిపారు.

# ట్రాక్టర్ నడుపుతూ జారీపడి యువకుడు మృతి





**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ :** ట్రాక్టర్‌ను నడుపుతూ అదుపుతప్పి ఆ ట్రాక్టర్ కింద పడి యువకుడు దుర్మరణం పాలయ్యాడు. మంగళవారం చిర్రివారిగూడెం నుంచి జీలుగుమిల్లి ట్రాక్టర్లో మట్టిని తరలిస్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ నడుపుతున్న యువకుడు దాని క్రింద పడి దుర్మరణం పాలైనట్లు స్థానికులు పేర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని చిర్రివారిగూడెం గ్రామానికి చెందిన పొట్ట అఖిల్ (17) ప్రమాదంలో మృతి చెందాడు. ట్రాక్టర్ వెళుతున్న సమయంలో రహదారి పక్కనే ఉన్న మొద్దును ట్రాక్టర్ ఎక్కడంతో అదుపు తప్పి ట్రాక్టర్‌పై డ్రైవింగ్ సీట్లో నుంచి అఖిల్ క్రింద పడగానే ట్రాక్టర్ వెనక చక్రాల కింద నలిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లితండ్రి ఇద్దరు మరణించడంతో మేనమామల దగ్గర ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై వి.క్రాంతి కుమార్ తెలిపారు. అయితే అఖిల్ గ్రామంలో అందరితో ఎంతో కలివిడిగా ఉంటాడని వయసు చిన్నదైనప్పటికీ ట్రాక్టర్ నడపడంలో ఎంతో ఆరితేరాడని పలువురు పేర్కొంటున్నారు. అప్పటివరకు తమతో కలిసి ఉన్న అఖిల్‌మృతి చెందడంతో చిర్రివారి గూడెం లోను జీలుగుమిల్లి లోనూ విషాద ఛాయలు అలుకున్నాయి. పది మందిలో కలుస్తూ వరుసలు పెట్టి పిలుస్తూ ఎంతో ఆప్యాయంగా ఉండే అఖిల్ మృతి చెందటం జీర్ణించుకోలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్త పాటిస్తే ఇంతటి ఘోరం జరిగి ఉండేది కాదని, యువకులు ప్రమాదాలపై దృష్టి పెట్టాలని పలువురు పేర్కొంటున్నారు.

### రామలింగేశ్వర స్వామి వారి

# ఆలయంలో కోటి దీపోత్సవం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెంలోని బైనేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ ఉమా సహిత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం రాత్రి కోటి దీపోత్సవం వేలాదిమంది భక్తులతో దీపారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాధరావు,పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు,ఆలయ కమిటీ అధ్యక్షులు మేకా సింహాద్రి దంపతులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కూటమి నాయకులు



**కైకలూరు,మేజర్ న్యూస్,** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి దశగా అడుగులు వేస్తుంది. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కైకలూరు లోని నిమ్మగడ్డ నాగభూషణం ప్రభుత్వ జూనియర్ కళాశాలను కూటమి నాయకులు,అధికారులు కలిసి సందర్శించారు. కళాశాల నందు మధ్యాహ్న భోజనం పథకం అమలవుతున్న తీరును పరిశీలించారు. కళాశాలలోని వసతులు పై విద్యార్థి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కూటమి నాయకుడు పరిశీలించి విద్యార్థులకు పెట్టే భోజనం వసతుల్లో కొన్ని విషయాలను ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకోవచ్చారు. ఈ విషయంపై మండల ఉపాధ్యక్షులు మంగనేని రామకృష్ణ స్పందిస్తూ ఈ సమస్యను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పూల రామచంద్రరావు, వైవాక శంకర్, టిడిపి సీనియర్ వీర బత్తిన సుధా,దుర్గ శీను,ఎన్‌డిఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నారాయణ స్కూల్లో విద్యార్థులకు కాన్ఫరెన్స్ ప్రోగ్రాం





**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక నారాయణ స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఫస్ట్ టర్మ్‌లో నేర్చుకున్న రైటింగ్, రీడింగ్, రైమ్స్ అండ్ మ్యాథ్స్ విత్ ప్రాజెక్టులతో తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రతిభాపాటవాలు చూసి ముగ్ధులయ్యారు. వినూత్న అకాడమిక్ ప్రోగ్రాం తో ముందుకు వెళుతున్న నారాయణ స్కూల్ యాజమాన్యాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తులసి వెంకటేష్ మాట్లాడుతూ పిల్లలు ఎంత అభివృద్ధి చెందారు అనేది పరిశీలించడానికి తల్లిదండ్రులకు ఒక అవకాశం అనిఅన్నారు. ప్రిన్సిపాల్ తులసి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించడంలో నారాయణ స్కూల్ ముందు ఉంటుందని అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడం,విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యా విధానాన్ని నారాయణ స్కూల్ అమలు చేస్తుందని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నారాయణ స్కూల్స్ ఏజిఎం పి.రామిరెడ్డి, ఆర్ఐ కృష్ణ కిషోర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అగస్తేశ్వరునికి అన్నాభిషేకం



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పెనుగొండ మండలం వడలిగ్రామంలో వేంచేసి యున్న శ్రీపార్వతీసమేత అగస్తేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఋత్వికులు పూజ్యం విశ్వనాథశర్మ ,ఆలయ అర్చకులు పూజ్యం మణి వార్ల సారథ్యంలో ఉదయం అయ్యప్ప దీక్షాపీఠం గురుస్వాముల ఆధ్వర్యంలో గణపతి హెూమం నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరపూజ, పుణ్యావచనం ,పంచగవ్యం ,త్రిశూలపూజ ,మహన్యాసం ,11 ద్రవ్యాలతో శ్రీ పార్వతీ సమేత అగస్తేశ్వరస్వామి వార్లకు అభిషేక కార్యక్రమం అనంతరం 2 క్వింటాల అన్నంతో స్వామివారికి అభిషేకించారు. సాయంత్రం లక్షపత్రి పూజ ,అంగరంగ వైభవోపేతంగా భక్తుల సమక్షంలో స్వామివారి కళ్యాణం నిర్వహించారు.

ఆలయ ఈవో ఆకుండి పంచముఖి హనుమాన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో కి విస్తృతంగా తీసుకెళ్లాలి






**– పాత్రికేయులకు ఎమ్మెల్యే బడేటి పిలుపు**

**– పీఐబి విజయవాడ ఆధ్వర్యంలో ఏలూరులో పాత్రికేయులకు వార్తాలాప్**

**ఏలూరు,మేజర్ న్యూస్** : ప్రజల జీవన పురోగతిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య పాత్రికేయులకు పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) – విజయవాడ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించిన వార్తాలాప్ కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రజల్లో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పించాలని,అప్పుడే ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకొని పురోగతిని సాధించగలుగుతారని రాధాకృష్ణయ్య అన్నారు.భారత ప్రభుత్వం, మీడియా సంస్థలకు మధ్య పీఐబీ నమ్మకమైన వారధిగా నిలుస్తుందని పీఐబీ–విజయవాడ డైరెక్టర్ జీ.సురేష్ కుమార్ అన్నారు. మీడియా సంస్థలు సంచలనాత్మక వార్తలను అందజేయడమే కాకుండా ప్రజోపయోగ, అవగాహనాత్మక కథనాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.రాష్ట్ర సమాచార ,ప్రజా సంబంధాల శాఖలో డిప్యూటేషన్‌లో ఉన్న నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం ప్రొఫెసర్ అనిత అవగాహన కల్పించారు. ప్రస్తుత సామాజిక మాధ్యమ ప్రపంచంలో మీడియా పాత్ర రోజురోజుకు అనేక మార్పులకు లోనవుతుందన్నారు. విస్తృతంగా ప్రజలకు చేరుతున్న సమాచారంలో వాస్తవాలు నిర్ధరించుకోవడం కష్టంగా మారిందన్నారు.ఈ సమయంలో పాత్రికేయులే విశ్వసనీయమన సమాచారాన్ని అందించే బాధ్యతల్ని చేపట్టాలని కోరారు. నామమాత్రపు ప్రీమియంతోనే దేశ పౌరులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల జీవిత బీమాలు, ప్రజల జీవన ప్రమాణాల్ని పెంపొందించేందుకు అందిస్తున్న రుణ పథకాల గురించి యూనియన్ బ్యాంక్ డిస్టిక్ లీడ్ మేనేజర్ డి.నీలాద్రి, పాత్రికేయులకు అవగాహన కల్పించారు.రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యానవన పంటల సాగులో, పామాయిల్, కోకో, కొబ్బరి దిగుబడిలో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సజా నాయక్ తెలిపారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు, ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు, వాటి సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలు, లాభాల్ని పాత్రికేయులే రైతులకు చేరవేయాలన్నారు. ప్రజల ఆరోగ్య రికార్డుల్ని డిజిటల్ పద్ధతిలో భద్రపరిచి, అత్యవసర సమయాల్లో సులువుగా, కచ్చితమైన వైద్య సహాయం అందించేందుకు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఎబిహెచ్ఎ) గురించి డాక్టర్ భార్గవి, చీఫ్ అసిస్టెంట్ సర్జన్(సిఏఎస్) వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో నెలకొల్పాల్సిన వ్యవస్థలు గురించి పాత్రికేయులకు ఐసీడీసీ నోడల్ ఆఫీసర్ (ఉమెన్ అండ్ చైల్డ్) తులసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీబీసీ సహాయ సంచాలకులు ఆర్, రమేష్ చంద్ర, పీఐబీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిరికిపంద చర్యలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం



**కైకలూరు,మేజర్ స్థానిక** : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మొంతా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను పరామర్శిం చడానికి కృష్ణా జిల్లా పర్యటించారు.ఈ పర్యటన లో వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, మేధావుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి సిఏ బీ వీ రావు పాల్గొన్నారు. ఈ సందర్భం గా కూటమి ప్రభుత్వం అడుగడుగునా ఆంక్షలు విధిస్తూ రైతులను కార్యకర్తలను హైవే బ్లాక్ చేసి పోలీస్ వ్యవస్థను ఉపయోగించి అడ్డుకుంటుంది.ఉయ్యూరు హైవే పై అధికార జులుంతో అందర్నీ ఆపివేయటంతో పోలీసుల కు బీ వీ రావుకి మధ్య వాగ్వాదం. చోటు చేసు కుంది.బీ వీ రావు మాట్లాడుతూ హైవే మీద రైతులను, ప్రజలను, కార్యకర్తలు ఆపే హక్కు పోలీసులకు లేదు అని, కూటమి ప్రభుత్వం ఇలాంటి చర్యలను మానుకుని రైతులను ఆదుకోవాలి అన్నారు. ప్రజల్లో జగన్ మీద ఉన్న ప్రేమ తట్టుకోలేక కూటమి ప్రభుత్వం ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతుంది అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురంలో స్త్రీ శక్తి విజయ ర్యాలీ







**– ప్రపంచ కప్ గెలుపు ప్రతి భారతీయురాలి గౌరవానికి, ధైర్యానికి,నిదర్శనం**

**నర్సాపురం,మేజర్ న్యూస్:** స్త్రీ శక్తి గర్వాన్ని ప్రతిబింబిస్తూ, భారత మహిళా క్రికెట్ జట్టు 2025 ప్రపంచ కప్‌ను గెలుచుకున్న సందర్భంగా మంగళవారం పట్టణంలో స్త్రీ శక్తి విజయ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, నరసాపురంలోని వై.ఎన్. కాలేజీ, సూర్య కాలేజీ, గౌతమి కాలేజీ, ఆదిత్య కాలేజీ, జానకి కాలేజీ, స్వర్ణాంధ్ర కాలేజీ వంటి విద్యాసంస్థల నుండి 2వేల మందికి పైగా మహిళా విద్యార్థులు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు. మహిళా క్రికెట్ జట్టు విజయం కేవలం ఒక క్రీడా గెలుపు కాదు ు స్త్రీ శక్తి సామర్థ్యం, ఆత్మవిశ్వాసం, భారత గౌరవం ప్రపంచానికి చాటిన ఘనత అని నాయకర్ అన్నారు.“నేను ఈరోజు ఎమ్మెల్యేగా నిలబడ్డాను అంటే, అది మీరు అందించిన మద్దతు, ఆశీర్వాదం వల్లే సాధ్యమైంది. నా ప్రయాణంలో నాకు ధైర్యం, ప్రోత్సాహం ఇచ్చింది నా సతీమణి. ప్రతి విజయానికి వెనుక ఒక మహిళ ఉంటుంది.ఈ విజయం కేవలం ప్రపంచ కప్ గెలుపు కాదు,ఇది ప్రతి భారతీయురాలి గౌరవానికి, ధైర్యానికి, కృషికి నిదర్శనం అన్నారు. మహిళా విద్యార్థులు మన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డీఎస్పీ శ్రీ వేద ని ఆదర్శంగా తీసుకుని వారిలాగా అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు.అనంతరం కేక్ కటింగ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,డీఎస్పీ శ్రీ వేద,ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ,పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వర రావు, సిరిగినీడి రాజ్యలక్ష్మి,జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు,వలవల నాని,వాతాడి కనకరాజు,బందెల రవీంద్ర,పోలిశెట్టి నలిని,అంబటి అరుణ, తోట అరుణ,కొప్పాడ కృష్ణవేణి, జనసేన నాయకులు,కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో బిక్ష ఏర్పాటు



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్:** శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దివ్య క్షేత్ర ప్రాంగణంలో 34వ రోజు మంగళవారం మాల ధరించిన భక్తులకు అన్న ప్రసాదం పెద్దగురవయగూడెం మణికంఠ పీఠం,వారితోపాటు చింతలపూడి గంధం చంటి,హైదరాబాద్ యలమంచిలి మురళి ప్రవీణ్ సహకారంతో స్వాములకు బిక్ష ఏర్పాటు చేసినట్లు అన్నదాన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసం కావడంతో కాశీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారని,మాల ధరించి దీక్ష చేపట్టిన స్వాములతో పాటు ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని ఇంత పెద్ద కార్యక్రమం కేవలం దాతలు సహకారంతోనే జరుగుతుందని వివరించారు.

## దేవుడు హుండీని పగలగొట్టిన దొంగలు



**కుకునూర్,మేజర్ న్యూస్** : మండల పరిధిలోని చిరవల్లి కట్టమీద ఉన్న పేరంటాల అమ్మ గుడిలో ఉన్న హుండీని సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టారు. సుమారు 1500 రూపాయలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు స్థానిక తాండ్ర సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్** : సాయి రాకేష్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన చిటికిన అక్షిత్ రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు సాయి రాకేష్ విద్యా సంస్థల అధినేత ఎస్.ఆర్ ఆర్ నరసింహారాజు తెలిపారు. ఏలూరు జిల్లా టీ నర్సాపురం గ్రామంలో జడ్పీ హైస్కూల్ లొ నిర్వహించబడిన జిల్లాస్థాయి ఆటల పోటీలలో సబ్ జూనియర్స్ విభాగంలో గవరవరం గ్రామంలో గల సాయి రాకేష్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి సిహెచ్ అక్షిత్ కుమార్ కబడ్డీ ఆటలో జిల్లా స్థాయిలో ఎంపిక కాబడి రాష్ట్రస్థాయికి వెళ్లేందుకు అవకాశం పొంది ఉన్నాడని ,ఈ విద్యార్థిని వ్యాయామ ఉపాధ్యాయులను, శ్రీ వెంకటపతి రాజువిద్యాసంస్థల చైర్ పర్సన్ ఎస్ ఆర్ ఆర్ పి సుభద్ర సుభద్రాదేవి , ప్రధాన అధ్యాపకులు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది వీరిని అభినందించారు.

## వైసీపీ వ్యాఖ్యలను ఖండించిన జనసేన నేత కోయ వెంకట కార్తీక్



**పెనుమంట్ర,మేజర్ న్యూస్** : తుఫాను రక్షణ చర్యల్లో ప్రభుత్వం విఫలం అంటూ వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను పెనుమంట్ర మండల జనసేన పార్టీ అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్ తీవ్రంగా ఖండించారు.

మంగళవారం ఇక్కడ ప్రకటన చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,రాష్ట్ర హెూం మంత్రి,విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నతాధికారులతో రాష్ట్ర సచివాలయంలో రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు మొంత తుఫాన్ ప్రభావాన్ని సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తూ వచ్చిన సంగతి ప్రజలకు తెలుసని ఆయన పేర్కొన్నారు.